జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, జనవరి 24, 2025 పేజీలు: 8

## నల్లమల్లలో వన్య ప్రాణుల

# సర్వే షురూ

-20వ తేదీ నుంచి 25 వరకు కొనసాగుతున్న గణన
-హర్బి ఓరస్, కార్ని ఓర స్ రెండు విభాగాలుగా గణన
-ఎన్ టి సి ఏ ఆదేశాల మేరకు నాలుగు సంవత్సరాలకు ఒకసారి గణన
- లాస్ట్ టైం కన్నా ఈసారి ఎక్కువ రిజల్ట్ వస్తాయి
- నాగర్ కర్నూల్ డి ఎఫ్ ఓ రేవంత్ చంద్ర

నాగర్ కర్నూల్ జనవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో దట్టమైన అటవీ మన్యం మలుపులు పక్షుల కిలకిల రావాలు, అటవీ తల్లి సోయగాల మధ్య అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో శాఖాహారం మాంసాహారం వన్యప్రాణుల గణన ఈనెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఉత్సాహంగా కొనసాగుతుంది. అటవీలో వన్యాప్రాణుల సంఖ్య ఎంత..? అడవిలో పులుల సంఖ్య ఎంత..? వాటి ఆహార సేకరణ జీవనశైలి విధానంపై ప్రత్యేక సర్వే కొనసాగుతుంది. అనే అంశాలపై అటవీ శాఖ అధికారులు అత్యంత శాస్త్రీయంగా పకడ్బందీగా ఈ సర్వే ను కొనసాగిస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా డి ఎఫ్ ఓ రేవంత్ చంద్ర వెల్లడించారు.

-మిగతా 2లో..



## వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా

# ముందస్తు చర్యలు

- కోయిల్‌కొండలో 19 ఎంఎల్‌డీ మిషన్ భగీరథ ప్లాంట్ ను పరిశీలించిన కలెక్టర్



2 లో

## ఆమె తీరుతో విద్యావ్యవస్థలో మానవత్వం మంట కలిసిపోయింది



2 లో

## ప్రజలు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రమాదాలను

# నివారించాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 23 (ప్రజా జ్యోతి)

రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈరోజు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా కేంద్రంలోని అభినందన గార్డెన్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో శుక్రవారం

-మిగతా 2లో..

-క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.
-కలెక్టర్ సిక్తా పట్నాయక్.
- ఎస్పీ డాక్టర్ వినీత్
-ప్రాణం తిరిగి రానిది, రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం.
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు.
-రోడ్డు ప్రమాదం జరిగితే ఎక్కడైనా చూస్తే వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి.
-ప్రజలు త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైన డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దు.
-రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు నుండి 10 రోజులు పలు కార్యక్రమాలు.



## నల్లమల్లలో వన్య ప్రాణుల

# సర్వే షురూ

ఇదిలా ఉండగా నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఏ టి ఆర్ లో అంతర్భాగమైన అటవీ ప్రాంతంలో హర్బి ఓరస్ కార్నివోరస్ మంగళారం నుంచి గణన ప్రారంభమైన విషయం విధితమే. సుమారుగా అటవీ ప్రాంతం 20611 చదరపు కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం విస్తరించ ఉంది వన్య ప్రాణుల గణన నిమిత్తం అటవీ ఉన్నత అధికారులు సర్వం సిద్ధం చేసింది. (ఎన్ టి సి ఏ) నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాలు జిల్లాల వన్య ప్రాణాలు ఉన్న ప్రదేశాల్లో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం ఆనవాయితీ ఈసారి వన్య ప్రాణుల సంఖ్య పెరిగే అవకాశం మెండుగా ఉందని నాగర్ కర్నూల్ జిల్లా డీఎఫ్ ఓ రేవంత్ చంద్ర ప్రజా జ్యోతి దినపత్రిక విలేకరికి వివరణలో పేర్కొన్నారు.

**రెండు దశల్లో వన్యప్రాణుల గణన కొనసాగుతుంది:**

ఎన్ టి సి ఏ ఆధ్వర్యంలో హార్బి ఓరస్.. కర్ని ఓరస్ రెండు దశల్లో వన్యప్రాణుల గణన వాటి పాదాల ముద్రల ఆధారంగా, ప్రతిరోజు రెండు కిలోమీటర్ల మేర వాటి జాడలను గుర్తించి ట్రాక్ చేసి, అప్లోడ్ చేసి ఎన్ టి సి ఏ కి పంపడం జరుగుతుందని సర్వే ఉన్నత అధికారులు పేర్కొన్నారు. రెండు దశల్లో మాంసాహారం శాకాహార జంతువుల కొనసాగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన జంతువుల వివరణ (ఏ టి ఏ ) ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ యాప్ లో పొందుపరచడం జరుగుతుందని వివరించారు.

**వినూత్నంగా వాలంటరీ సేవలు వినియోగం:**

దేశంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి నూతన వరవడిని కొనసాగిస్తూ, వినూత్నంగా అటవీ ప్రేమికుల వాలంటరీల సేవలు వినియోగించుకోవడం అభినందనీయమని పర్యాటక ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 150 మంది కీ సర్వేలో అవకాశం కల్పించారు. ఈ సర్వేలో అటవీ సిబ్బంది 200 మందితో పాటు వీలు పాల్గొననున్నారు. సర్వేలో పాల్గొన్న వారికి ప్రత్యేక టీషర్ట్స్ క్యాప్ లతో పాటు అడుగు జాడలను సేకరించే జిప్ లాక్ కిట్లను అందజేశారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 5 కిలోమీటర్ల మేర నడక ద్వారా సర్వే కొనసాగుతుంది.



**నిఘాలో 214 బీట్లు ఉన్నాయి నాగర్ కర్నూలు జిల్లా డి ఎఫ్ ఓ రేవంత్ చంద్ర:**

వన్నె ప్రాణుల సర్వే 214 బీట్లలో అత్యంత ప్రమాణికంగా శాస్త్రీయ పద్ధతి ద్వారా ఈ సర్వే జరుగుతుందని నాగర్ కర్నూలు జిల్లా ఫారెస్ట్ అధికారి రేవంత్ చంద్ర పేర్కొన్నారు. ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ ద్వారా గణన ప్రారంభమైందని ఈ సర్వేలో 190 మంది బేస్ క్యాంప్ సిబ్బంది తోపాటు 120 మంది సిబ్బంది రేంజ్ అధికారులు 150 మంది వాలంటీర్స్ తో ఈ గణన కొనసాగుతుందని క్లుప్తంగా వివరించారు. ప్రతిరోజు ట్రాన్ జాక్ స్లో రెండు కిలోమీటర్ల మేర నడిచి సర్వే కొనసాగుతుందని మన దేశంలో పులులకు ప్రత్యేక స్థానం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. గణనలో భాగంగా వివిధ జంతువుల ముద్రలను రికార్డ్ చేసి స్టోర్ చేసి ఎన్ టి సి ఏ కి పంపడం జరుగుతుందని వివరణలో డీఎఫ? రేవంత్ చంద్ర స్పష్టం చేశారు. అదే మాదిరిగా వాలంటరీ ఉత్సాహంగా సంతోషంగా ఈ సర్వేలో పాల్గొనడం విశేషం అన్నారు

## ప్రజలు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, ప్రమాదాలను నివారిస్తూ, ప్రాణ నష్టాన్ని తగ్గించాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేకమైన చర్యలను చేపడుతూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ఇతరులు పాటించే విధంగా ప్రోత్సహించాలని ఇతరులకు ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే వెంటనే వారికి సహాయం చర్యలు చేపట్టాలని, సహాయం చేసిన వారికి ప్రభుత్వం తరఫున 5000 రూపాయలు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. సహాయక చర్యలు చేసిన వారికి ఎలాంటి ఇతర వేధింపు హై విట్ నెస్ అలాంటివి ఏమి ఉండవని సాధ్యమైనంత వరకు సహాయం చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని ఒకవేళ రోడ్డు ప్రమాదాలు జరిగితే జీవితాంతం ఆ కుటుంబానికి భారంగా ఉండే అవకాశం ఉంటుందని, కుటుంబం జీవన పరిస్థితి రోడ్డున పడే అవకాశం ఉందని కాబట్టి ముందస్తు రోడ్డు ప్రమాదాలు జరగకుండా సాధ్యమైనంతవరకు వాహనాలకు బ్యాక్ సైడ్ లో రేడియం స్టిక్కర్స్ వేయించుకోవాలని, వాహనదారులు స్పీడ్ వెళ్లకుండా నెమ్మదిగా వాహనాల నడపాలని, సైన్ బోర్డ్స్ గమనిస్తూ వెళ్లాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల జరక్కుండా డ్రైవర్ స్టీరింగ్ వద్ద, టూ వీలర్స్ కి రీడింగ్ మీటర్ వద్ద తల్లిదండ్రుల పోటోల స్టిక్కర్లు లక్ష వరకు ఇస్తానని వాటిని పోలీస్ శాఖ ట్రాన్స్పోర్ట్ శాఖ వాహనదారులకు కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత ప్రతి వాహనదారుడిలో మార్పు రావాలని, ఈ రోజు నుంచి మన రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో ఒక్కరు కూడా చనిపోకుండా చూడాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సంబంధిత అధికారులతో పాటు పోలీస్ శాఖ ట్రాన్స్పోర్ట్ అధికారులు ఒక్క జనవరి నెల నే కాకుండా సంవత్సరం మొత్తం రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పాఠశాల కళాశాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను తగ్గించవచ్చని ఒకవేళ ప్రమాదం సంభవించిన ప్రాణనష్టాన్ని తక్కువ చేసేలా డిఫెన్సివ్ డ్రైవింగ్ ను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని వాటిని పాటించేలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వవద్దని, 18 సంవత్సరాలు నిండని వారికి వాహనాలు నడిపే శక్తి ఆత్మస్థైర్యం మెలుకువలు ఉండవని తెలిపారు. సరైన సమయంలో లైసెన్స్ ని పొంది వాహనాలను నడపాలని సూచించారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, లాంటివి జరగకుండా చేయకుండా ఉండాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు బారినపడి మరణించిన కుటుంబాలకు పోలీస్ శాఖ ప్రత్యేక సేవలు ఈ సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులకు ఇంటి దగ్గరికి వెళ్లి వారికి కావాల్సిన డాక్యుమెంట్స్, ఎఫైర్ కాఫీలు ఇతర సదుపాయాలు ఇంటి దగ్గరనే సమకూరుస్తామని అలాంటివి ఇప్పటినుండి ఏర్పాటు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల వెంటనే గుర్తించి సత్వర సేవలందించడానికి ప్రత్యేక హార్ట్ లైన్ ఒకటి సెల్ ఫోన్ నంబర్ను ప్రవేశపెట్టడం జరుగుతుందని రోడ్డు ప్రమాదాలు గుర్తిస్తే వెంటనే ఈ నెంబర్ సమాచారం ఇస్తే సత్వర సేవలు అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రాణం పోతే తిరిగి రాదని వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలు వాహనాలు నడపాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన వాల్పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం ప్రజలతో యువకులతో కలిసి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పోలీసు అధికారులు డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ అండ్ బీ ఎస్. ఈ రమణయ్య, సీఐ లు శివశంకర్ రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఎస్సై వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కళాశాల, పాఠశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పోలీసు సిబ్బంది పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు

మహబూబ్‌నగర్, జనవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఈ మేరకు కోయిల్?కొండ మండలంలోని రాంకొండ గుట్ట సమీపంలో నిర్మించిన 19 ఎంఎల్?డీ మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్?ను కలెక్టర్ పరిశీలించారు. నీటి శుద్ధి జరిగే విధానం, గ్రామాలకు త్రాగునీటి సరఫరా చేసే ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అదే ప్లాంట్ ద్వారా నీటి సరఫరా జరుగుతున్న జమలాపురం గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి త్రాగునీరు సక్రమంగా అందుతున్నదా, ట్యాంకులను శుభ్రపరుస్తున్నారా, బ్లీచింగ్ పౌడర్ వినియోగిస్తున్నారా అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఇచ్చిన సమాధానాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

అలాగే గ్రామంలో నీటి సరఫరా నిర్వహణకు సంబంధించి వీ.డబ్లు.ఎస్.సీ చైర్మన్, సభ్యులతో చర్చించారు. గ్రామ పంచాయితీ నిర్వహిస్తున్న నీటి సరఫరా రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్?ఈ జగన్మోహన్, ఈఈ (గ్రిడ్) శ్రీనివాస్, ఈఈ (ఇంట్రా) జయబాయి, జమలాపురం గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, మిషన్ భగీరథ డీఈఈలు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమె తీరుతో విద్యావ్యవస్థలో మానవత్వం మంట కలిసిపోయింది

జడ్చర్ల, జనవరి 23, ప్రజా జ్యోతి

జడ్చర్ల ప్రభుత్వ కళాశాలలో తోటి ఉద్యోగుల పట్ల, విద్యార్థుల పట్ల మానవత్వం, విద్యా విలువలు, కార్యాలయ సంస్కృతి వంటి విషయాలన్నీ ఆ మహిళా ప్రిన్సిపల్ వ్యవహార శైలితో మంట కలిసిపోయాయి అన్న విషయాలు జడ్చర్లలో పలువురుని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. పట్టణంలోని స్థానిక కళాశాలలో పనిచేస్తున్న మహిళా ప్రిన్సిపల్ తనతోటి సహచర ఉద్యోగులపై వ్యవహరిస్తున్న తీరుపై ఉద్యోగులంతా తీవ్ర మనోవేదనతో దిగులు చెందుతున్నారు. పనితీరులో లోపాలపై సరిదిద్దే ధోరణి ఉండాల్సిన స్థానంలో, అతి మానసికంగా, ఇబ్బందికరమైన, అవమానకరమైన మాటలతో తిడుతూ ఉద్యోగులను చిత్రహింసలకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి రావడమే ఒక భయంగా మారిందని, రోజూ అవమానాలు, మాటల దాడులతో తాము లోపలే కరిగిపోతున్నామని పలువురు ఉద్యోగులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒక విద్యా సంస్థకు నాయకత్వం వహించాల్సిన వ్యక్తి నుంచి ఇలాంటి కఠినాత్మక, అమానుష ప్రవర్తన ఎదుర్కోవడం తమ ఖర్మగా మారిందని, పని పట్ల నిబద్ధత లేని, మానవ సంబంధాలకు విలువ ఇవ్వని వ్యక్తి ప్రిన్సిపల్?గా దొరకడం తమ జీవితంలో అతి దురదృష్టకరమైన అంశమని వారు వేదనతో చెబుతున్నారు. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, అదే కళాశాలలోని ఒక వర్గం ఉద్యోగుల అండదండలతో ఆ మహిళా ప్రిన్సిపల్ మరింత రెచ్చిపోయి, నానా బూతులు, అశ్లీల పదజాలంతో సహచరులను దూషిస్తూ వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితి ఉద్యోగుల మానసిక స్థితిని పూర్తిగా కుదిపేసి, వారి కళ్లల్లో కంటతడి నింపుతోంది. అంతేకాదు, విద్య అనే పవిత్ర వాతావరణంలో ఉండాల్సిన బాలికల పట్ల కూడా ఇబ్బందికరమైన, అవమానకరమైన మాటలు ప్రయోగించడంతో, కళాశాలలో చదువుతున్న బాలికలంతా తీవ్రమైన ఒత్తిడికి, భయానికి లోనవుతున్నారనే ఆరోపణలు మరింత కలచివేస్తున్నాయి. చదువు చెప్పాల్సిన స్థలం ఒక మానసిక హింసాకేంద్రమై మారుతోందన్న భావన తల్లిదండ్రులకూ, సమాజానికీ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, గంభీరంగా తీసుకుని, ప్రతి ఒక్క విద్యార్థినిని, ప్రతి ఉద్యోగిని వ్యక్తిగతంగా విచారించి, వాస్తవాలను వెలికి తీయాలని, ఆరోపణలు నిజమైతే సదరు మహిళా ప్రిన్సిపల్?పై కఠినమైన చర్యలు తీసుకోవాలని సహచర ఉద్యోగులు మీడియా ప్రతినిధుల ఎదుట తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఇది కేవలం ఒక కళాశాల సమస్య కాదు, విద్యా వ్యవస్థలో మానవత్వం నిలబెట్టాల్సిన అత్యవసరతను గుర్తు చేసే హృదయ విదారక ఘటనగా ఇప్పుడు మారింది.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి






జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల జనవరి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.ఈ నెల 25న 16వ,జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు,ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు.ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన,ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు.ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని,ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు.ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు,ర్యాలీలు,విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తా

## ఇంచార్జ్ యం పి డి ఓ ఏ.అంజయ్య.



**మునిపల్లి జనవరి 23 (ప్రజాజ్యోతి)**
:ప్రభుత్వము ఇస్తున్న పథకాలను అర్హులైన ప్రజలకు పారదర్శకంగా అందిస్తానని ఇంచార్జ్ యం పి డి ఓ ఏ.అంజయ్య స్పష్టం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ప్రజాజ్యోతి తో ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కృషిచేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు వట్పల్లి మండలములో విధులు నిర్వహించిన ఆయన ప్రస్తుతం మునిపల్లి మండల ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టటం జరిగిందని అన్నారు.పంచాయతీ కార్యదర్శి లు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీ లలో సక్రమంగా విధులు నిర్వహించాలని అన్నారు.పారిశుద్ధ్యం,త్రాగునీరు,పంచాయతీల రికార్డులను ప్రజలకు,ప్రజాప్రతినిధులకు,అధికారులకు జవాబు ధారీగా ఉంచాలని సూచించారు. మండల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళికలు అమలు,నిధుల సద్వినియోగం కై ప్రజా ప్రతినిధులు,అధికారులు,ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వము నుండి గ్రామ పంచాయతీ లకు నిధులు కూడా విడుదలవుతున్నాయి .నిధులను గ్రామాల అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

## -ఎన్.శంకర్,మండల విద్యాధికారి,

**సదాశివపేట జనవరి 23 ప్రజాజ్యోతి :**
ఈరోజు సదాశివపేట పట్టణంలో గల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో కమ్యూనిటీ లీడర్స్ సమావేశం లో పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ 4వతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని 5వ తరగతిలో ప్రవేశం పొందుతారని తెలిపారు. ప్రస్తుతం 10వతరగతి చదువుతున్న విద్యార్థులు కూడా వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కల్పిస్తారని,ఈ తరగతిలలో మొత్తం 80 విద్యార్థులలో 60 మంది మైనార్టీ విద్యార్థులకు, 20 సీట్లు నాన్ మైనార్టీ విద్యార్థులు ప్రవేశం కల్పిస్తారని,అదేవిధంగా 6,7,8తరతులు మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలలో మిగిలిన వాటికి విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారని అన్నారు.సంగారెడ్డి జిల్లా రీజినల్ లెవెల్ కోర్డినేటర్ బి.డి.బహుమతి మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల, మైనారిటీల కోసం తెలంగాణ ప్రభుత్వం 205 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారని,పాఠశాల ప్రిన్సిపాల్ మొసిన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారని,మైనారిటీ గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి 5వ తరగతి లో ప్రవేశానికి దరఖాస్తులను సమర్పించాలని మైనారిటీ కమ్యూనిటీ లీడర్స్ తెలిపారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్లు గౌస్, జగదీశ్వర్,మైనారిటీ నాయకులు అశ్వాక్ పటేల్, టీచర్స్,ఎంఆర్సి స్టాప్ అక్బర్, రాజేశ్వర్, రిపోర్టర్ హాజీ,పట్టణ వాసులు
షకీల్,ఘని పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.




# రామలింగారెడ్డి క్లినిక్ ను ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే





**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 23:**
గద్వాల జిల్లా కేంద్రంలోని భీంనగర్ నందు శ్రీ రామలింగారెడ్డి క్లినిక్ ను శుక్రవారం రోజున రిబ్బెన కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. శాలువా,పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా ఎమ్మెల్యే ను సత్కరించిన డాక్టరు రామలింగ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,పటేల్ ప్రభాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నజీర్ అహ్మద్ మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ శివ,మాజీ కౌన్సిలర్ పూడూరు కృష్ణ, శ్రీను ముదిరాజ్ నాయకులు సుదర్శన్, రామాంజనేయులు, లక్ష్మన్న, గంట రమేష్,పూడూరు శ్యామ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ గుట్టలను త్రవ్వేస్తే కఠిన చర్యలు

## తహసీల్దార్ ఏ. రంగారావు.



**మునిపల్లి జనవరి 23 (ప్రజాజ్యోతి)**
:ప్రభుత్వ భూములను ఆక్రమించిన,ప్రభుత్వ గుట్టలను త్రవ్వేస్తే కఠిన చర్యలు ఉంటాయని మునిపల్లి తహసీల్దార్ ఏ.రంగారావు హెచ్చరించారు. ప్రభుత్వ గుట్టలను నిరంతరంగా త్రవ్వేస్తూ మట్టి , మొరము,తరలిస్తున్న అంశాలపైన ప్రజాజ్యోతి వివరణ కోరగా అలాంటివి తమ దృష్టికి రాలేవని ,మైనింగ్ అనుమతులు ఉన్న గుట్టల్లో తప్పా,ఇతర ప్రభుత్వ గుట్టలను,భూములను ఆక్రమించిన,త్రవ్వేసినవారిపైన రెవెన్యూ, వాల్టా ,తదితర చట్టాల ఆధారంగా కేసులు నమోదు చేస్తామని అన్నారు.ప్రజలకు సంస్థపరమైన సేవలను పారదర్శకంగా అందిస్తానని చెప్పారు. పఠాన్ చేరు మండలము నుంచి మునిపల్లి మండలానికి బదిలీపైన వచ్చిన ఆయన మాట్లాడుతూ తనకున్న అధికారము పరిదిలో ప్రజలకు రెవెన్యూ సేవలను అందిస్తామని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని కలిసిన అలంపూర్ నూతన సీఐ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 23:**

అలంపూర్ నూతన సీఐజోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ గా వి.ప్రదీప్ కుమార్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

# అచ్చంపేట మార్కెట్లో వేరుశనగకు మద్దతు ధర

-- క్వింటాలుకు 10117 రూపాయలు
-- మోడల్ జడ 9879, కనిష్ఠ ధర 7001 రూపాయి
-- రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం
-- మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్

నాగర్ కర్నూల్ జనవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో వేరుశనగ కు 10117 రూపాయల మద్దతు ధర రైతులకు లభించింది. శుక్రవారం మార్కెట్లో ధర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ డైరెక్టర్లతోపాటు ట్రేడర్స్ అధ్యక్షుడు గోవింద్ సుధాకర్తో కలిసి మార్కెట్లోకి వచ్చిన పల్లిని పరిశీలించారు. ఈ సందర్భంగా అంతటి రజిత మల్లేష్ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని దీనికి గిట్టుబాటు ధర నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. రైతుల కళ్ళలో ఆనంద భాష్పాలు చూడడమే తమ సంకల్పం అన్నారు. మార్కెట్లో వచ్చిన పల్లికి గరిష్టంగా 10177 రూపాయలు,



మాడల్ ధర 9879 రూపాయలు కాగా కనిష్టంగా 7000 వేల రూపాయల మద్దతు ధర పలకడం జరిగిందన్నారు. ఆయన వెంట ట్రేడర్స్ అధ్యక్షుడు గోవింద్ సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కృష్ణా నాయక్, రైతులు తదితరులు ఉన్నారు

# ఆటో బోల్తా పడి మహిళ మృతి మరొకరి పరిస్థితి విషమం

ధన్వాడ జనవరి 23(ప్రజా జ్యోతి)
నారాయణ పేట్ జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం ధన్వాడ నుంచి అప్పంపల్లికి నాటు పనుల కోసం కూలీలు ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో అకస్మాత్తుగా పంది అడ్డంగా రావడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది ప్రమాద సమయంలో ఆటోలో మొత్తం 16 మంది కూలీలు ప్రయాణిస్తుండగా అందులో 10 మందికి స్వల్ప గాయాలు కాగా మిగిలిన 6 మందిని అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జయమ్మ అనే మహిళ మృతి చెందగా మంజుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు
ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే ఎంపీ డి.కె. అరుణ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్? డాక్టర్ సంపత్ కుమార్ కి ఫోన్ చేసి బాధితుల గురించి తెలుసుకొని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరినట్లు తెలిసింది



ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ధన్వాడ ఎస్?ఐ రాజశేఖర్ తెలిపారు

# కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటా పంపిణీ

8 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కొత్తగొల్ల సోమ శేఖర్

సదాశివపేట జనవరి 23 ప్రజాజ్యోతి
పట్టణంలో ని 8 వ వార్డు లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కొత్త గొల్ల సోమ శేఖర్.తన కార్యాకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ గత శాసన సభ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 10 పథకాలను ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. ఆ పథకాలకు సంబందించిన బాకీ కార్డులను ఇంటింటికి అందజేశారు. ప్రజలతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అమూల్ కానీ హామీలు ఏమిటంటే మహిళలకు 2500 బాకీ, దివ్యాంగులకు పెన్షన్లు బాకీ, విద్యార్థులకు స్కూటీలు బాకీ, వృద్ధులకు పెన్షన్లు బాకీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ బాకీ, రైతులకు రైతు భరోసా బాకి, రైతు రుణమాఫీ బాకి, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు బాకీ, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 బాకీ, ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12,000 బాకీ వంటి పది పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అందించకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. అందుకోసం ప్రజలు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాలన్నారు. అందుకోసం బి ఆర్. ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ బాకీల గురించి తెలియ పరుస్తూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి తమ ఓటు ద్వారా బుద్ది చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతికా నిరంజన్ షావలి దర్గా

-- అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్

నాగర్ కర్నూల్ జనవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో వెలిసిన, హజరత్ నిరంజన్ షావలి దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం దర్గా ఉత్సవాల్లో భాగంగా దర్గా వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించి చాదర్ కప్పి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ రంగాపూర్ గ్రామం సమీపంలో వెలసిన రెండు పుణ్యక్షేత్రాల్లో భక్తులు ప్రజలు సందర్శించి, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ, జీవనం కొనసాగించడం అభినందనీయం అన్నారు. అనంతరం చైర్మన్ కి దర్గా కమిటీ అధ్యక్షుడు రఫీ ఘనంగా సత్కరించారు.ఆయన వెంట కో ఆప్షన్ మెంబర్ ఖాదర్, చంద్రమోహన్, రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల లాలు యాదవ్, 20 వార్డు ఇంచార్జ్ భగత్ సింగ్, లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు



## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించాలంటూ కలెక్టరేట్లో ప్రతిజ్ఞ కార్యక్రమం



మహబూబ్నగర్, జనవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )
జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహబూబ్?నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బందితో "భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని"
ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట పట్టణ మరియు పలు గ్రామాలలోవిద్యుత్ అంతరాయం

విద్యుత్ టౌన్ ఏఈ...

సదాశివపేట జనవరి 23 ప్రజాజ్యోతి:
సదాశివపేట పట్టణ మరియు మండల పలు గ్రామాల విద్యుత్ వినియోగదారులకుతేదీ.24-01-2026 రోజు 33/11 కెవి సదాశివపేట్ టౌన్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేయుట గురించి సబ్ స్టేషన్ పరిధిలో గల సదాశివపేట పట్టణము కంబాలపల్లి రేజింతల్ సిద్దాపూర్ పెద్దాపూర్ నందికంది గొల్లగూడెం లలో ఉదయం 10:00 గంటల నుంచి మ 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది.అందుకువినియోగ దారులు సహకరించగలరు విద్యుత్ టౌన్ ఏ ఈ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇట్టి అంతరాయాన్ని ప్రజలు. వినియోగదారులు గమనించాలన్నారు

## ఘనంగాసుభాష్ చంద్రబోస్ జయంతి. వసంత పంచమి వేడుకలు

సదాశివ పేట జనవరి 23 ప్రజాజ్యోతి:
మండలం లోని కంబాలపల్లి గ్రామంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి మరియు వసంత పంచమి వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇందూర్ భారతమ్మ బాబు వారి వార్డు సభ్యులు సుభాష్ చంద్రబోస్. చదువుల తల్లి సరస్వతి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి మాత అని మనకు అక్షరాజ్ఞానం నేర్పిన దేవతా అని. అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుడు. ఆజాద్ హింద్ పౌజ్ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్రబోస్ అని ఆ మహనీయులు మన దేశానికి అందించిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పార్వతమ్మ. ఆంజనేయులు మరియు గ్రామ సెక్రెటరీ మరియు వార్డ్ సభ్యులు. కె ఆంజనేయులు. పి ప్రభు.భీమలదరి అనుసూజ. ,ప్రభాకర్ రెడ్డి. ఆఫ్రీన్. మునీర్ .ఇందూరి సునీత బాబు. ఎండీ ఖలీల్ గ్రామపెద్దలు మరియు గ్రామ పంచాయతీ కార్మికులు మరియు తదితరులు పాల్గొనడం.



# ఉన్నత లక్ష్యానికి పేదరికం అడ్డు కాదు : కలెక్టర్

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలి – సమయం వృథా చేయొద్దు



మహబూబ్‌నగర్, జనవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థినులకు సూచించారు. శుక్రవారం మహబూబ్?నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన పేరెంట్ – టీచర్స్ మీటింగ్ (పీటీఎం)లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. పరీక్షలకు ఇంకా నెల రోజుల సమయం ఉందని, టెన్షన్?కు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. 9, 10 తరగతుల్లో 90 నుంచి 100 శాతం ఫలితాలు సాధించినప్పటికీ, ఇంటర్మీడియట్ దశలో ఉత్తీర్ణత శాతం తగ్గడం గమనించాల్సిన అంశమని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉత్తమమైనవని, అనుభవం కలిగిన అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుకున్న ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా ఎదిగారని గుర్తు చేశారు. విద్యార్థినులను వారి లక్ష్యాలు, భవిష్యత్ ఆశయాల గురించి ప్రశ్నించగా, ఐఏఎస్, డాక్టర్, నర్సింగ్ వంటి రంగాల్లోకి వెళ్లాలని విద్యార్థినులు సమాధానం ఇచ్చారని తెలిపారు. విద్యార్థినులు భవిష్యత్?లో ఉన్నత ఉద్యోగాలు సాధించడమే కాకుండా వ్యాపారాలు, పరిశ్రమలు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. లక్ష్య సాధనకు పేదరికం, ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదని స్పష్టం చేశారు. పత్రికలు చదవడం ద్వారా సమాజంలో జరుగుతున్న అంశాలపై అవగాహన పెంచుకుని సాధారణ జ్ఞానం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని, మంచి ఆహార అలవాట్లు పాటించాలని తెలిపారు. పేరెంట్ – టీచర్స్ సమావేశాల ద్వారా విద్యార్థినుల విద్యా ప్రగతి, పాఠ్యాంశాల అవగాహన, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల బలాలు, బలహీనతలను తల్లిదండ్రులకు వివరించడం ద్వారా మానసిక, శారీరక, విద్యా అభివృద్ధికి అవసరమైన సరిదిద్దు చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసర్ జహాన్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలన చేతగాక - రాజకీయ కక్ష సాధింపు

**కొల్లాపూర్ జనవరి 23 ప్రజా జ్యోతి**



కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయలేక సక్రమంగా ప్రజలకు పాలన అందించలేక రాజకీయ కక్ష సాధింపు చేస్తున్నారన్న విషయాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూగమనిస్తున్నారు. ఎందుకంటే గ్రామాలలో ప్రతి ఒక్కరు 6 గ్యారంటీల భాగంలో మహిళకు 2500 వృద్ధులకు వికలాంగులకు 4000 నుండి 6000 కళ్యాణ లక్ష్మి క్రింద తులం బంగారం ఇస్తామని మీ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీ ఇచ్చారు కాబట్టి ఆ విషయాన్ని గ్రామాలలో ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు ప్రజలకు మీరు సమాధానాలు చెప్పలేక టిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన ఏ విధంగా బురద చల్లాలి నిరంతరం టిఆర్ఎస్ పార్టీ నేతలను విమర్శించడం తప్ప మీకు వేరే పని ఏమీ లేదు ఎందుకంటే అలివి కానీ హామీలు ప్రజలకు ఇచ్చి నెరవేర్చలేక ఎన్నో ఇబ్బందులు గురవుతున్నందుకు మీ లోపల మీకే భయం పుట్టుకున్నది ఇందులో భాగంగా మళ్లీ ఎప్పుడు మునిసిపల్ ఎన్నికలు జరగబోతున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లను కైవసం చేసుకుంటామా లేదా అనే ఆలోచన భయంతో ఉన్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు మీకు కర్ర కాల్చి గ్రామాలలో వాతలు పెట్టారు మళ్లీ మునిసిపల్ ఎన్నికల్లో మీకు కర్ర కాల్చి వాత పెట్టే రోజులు దగ్గరలో ఉంది ప్రజలే మీకు సమాధానం చెప్తారు. ఇలాంటి చిల్లర వేషాలు మానివేసి ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు సమాధానం చెప్పండి మళ్లీ నిన్న కొత్త వేషం ఎందుకంటే మునిసిపల్ ఎన్నికలు వచ్చినయి కాబట్టి ఆడపడుచులకు చీరలు ఇస్తే ఓట్లు వేస్తారని భ్రమలో ఉన్నారు కానీ జనాలు అన్ని గమనిస్తున్నారు కొల్లాపూర్ అభివృద్ధి 30 సంవత్సరాల లో ఏ మూలన ఏ అభివృద్ధి జరిగిందన్న విషయం వీధి వీధినా ఐదు సంవత్సరాల పిల్లవాణ్ణి అడిగిన చెప్తారు. అనంతరం ఇప్పుడు మీరు మంత్రిగా ఉన్నారు పరిశ్రమలు తీసుకురండి నిరుద్యోగులకు ఉపాధి కల్పించండి శ్రీశైలం నిర్వాసితులు 40 సంవత్సరాల నుండి 98 జీవో వంశం పైన పోరాటం చేస్తూనే ఉన్నారు ఆ విషయం మీకు తెలుసు రెండు పర్యాయాలు మంత్రిగా ఉండి మీరు నిర్వాసితులకు న్యాయం ఎందుకు చేయలేదని 98 జీవో నిర్వాసితుల తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న. జటప్రోలు బహిరంగ సభలో మీ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు కలిసి సభ వేదికపై నుండి శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని బహిరంగ సభ వేదిక పై నుండి భరోసా ఇచ్చారు నాటి నుండి నేటి వరకు ఇచ్చిన మాట ఎక్కడ. అనంతరం ఈ ఎండాకాలం రాబోతున్నది గ్రామాలలో నీళ్ల అవస్థలు ప్రజలకు ఉండే అవకాశాలు కనబడుతున్నాయి గ్రామాలలో మళ్లీ వాటర్ ట్యాంకులతో ప్రజలకు నీళ్లు అందించే అవకాశాలు కనబడుతున్నాయి రైతులకు పొలాలకు నీళ్లు కరెంటు కొలతలు మీ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ గ్రామాలలో మొదలయ్యాయి. తదుపరి ఇప్పటికీ ఏరియా బస్తాల కోసం ప్రజలు రైతు వేదికల ముందు చెప్పులు లైన్లో పెట్టి క్యూలో నిలబడుతున్నారు అయినా ఒక్క బస్తా ఏరుగా కూడా రైతులకు అందడం లేదు ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పడం కాదు ప్రజా సంక్షేమ పథకాల అందించడమే గొప్ప, ఇంకో విషయం ఒకే ఆఫీసు మీద ఎన్ని పేర్ల బోర్డు మారుస్తారు ఇప్పుడు గ్రంథాలయం అంటున్నారు గతంలో పురపాలక సంఘం ఆఫీసర్ అన్నారు ఇలా ఒక ఆఫీస్ పైన ఎన్ని పేర్లు మారుస్తారు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం

మొన్న హరీష్ రావు – నేడు కేటీఆర్.ఫోన్ ట్యాపింగ్ కేసులో పసలేదని అత్యున్నత న్యాయస్థానాలు తేల్చి చెప్పినా, కాంగ్రెస్ ప్రభుత్వం నీచపు రాజకీయాలు చేస్తుంది.ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా మారింది.రెండేళ్లుగా దర్యాప్తు బృందం కొండనుతవ్వి ఎలుకను కూడాపట్టలేదు.అధికారులు మారుతున్నారు కానీ ఆధారాలు చూపించడం లేదు.ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని నోటీసులు ఇచ్చినా న్యాయపరంగా ఎదుర్కొంటాం.కేటీఆర్కుసిట్ నోటీసులు ఇవ్వడాన్ని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.

## ఘనంగా జహంగీర్ పీర్ల జాతర ఉత్సవాలు

**దర్గా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వార్డ్ సభ్యులకు సన్మానం..**

**సదాశివపేట జనవరి 23 ప్రజాజ్యోతి:**
మండలంలోని కంబాలపల్లి గ్రామంలో జాంగిర్ పీర్ల జాతర ఉత్సవాలను శుక్రవారం నాడు దర్గా కమిటీ పెద్దలు కాజామీయా. మై బల్లి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గ్రామ సర్పంచ్. వార్డు సభ్యులు పాల్గొన్నారు దర్గా కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబా సభ్యులు దర్గాలో బాబాను వేడుకుంటే కష్టాలు తొలగిపోతాయని నమ్మకం. జహంగీర్ పీర్ల దర్గా అభివృద్ధికి తమ వంతు సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ పార్వతమ్మ ఆంజనేయులు. వార్డ్ సభ్యులు. కె ఆంజనేయులు.పి ప్రభు. అనుసూజ. ప్రభాకర్ రెడ్డి. ఇందూరి సునీత బాబు.ఎండీ ఖలీల్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 25 న వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం రాష్ట్రజిల్లా ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వానం...

**సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. మానయ్య**




**సదాశివపేట జనవరి 23 ప్రజాజ్యోతి:**
ఈనెల 25 ఆదివారం నాడు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘంరాష్ట్ర జిల్లా కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి సదాశివపేట్ ఎడ్లబజార్ సమాజం అధ్యక్షులు శ్రీ గందిగె రాజు ని, మరియు సదాశివపేట్ చౌకిమఠం సమాజం అధ్యక్షులు శ్రీ చీల మల్లన్న ను శుక్రవారం సదాశివపేట నివాస గృహంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి మానయ్య. రాష్ట్ర ఉపాధ్యక్షులు పృథ్వీరాజ్ లు వారిని మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, మిత్రులు సంఘం శ్రేయోభిలాషి వెంకట్ రావు పాల్గొనడం జరిగింది

## నూతన నీటి బోర్లు వేయించిన, సర్పంచ్

**-పెద్దదగడ గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్**

**చిన్నంబావి,జనవరి 23(ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సర్పంచ్ ఉడుతల భాస్కర్ ముందడుగు వేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గ్రామంలో నూతన నీటి బోర్లు వేయించి ప్రజలకు ఊరట కల్పించారు.గ్రామంలో పెరుగుతున్న నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందుచూపుతో ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం చేయడం నా బాధ్యత. అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండదు” అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో.ఉపసర్పంచ్ మొలకలపల్లి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూజారి నరసింహ, 8వ వార్డు మెంబర్ పెరుమాళ్ల మహేశ్వరి, 12వ వార్డు మెంబర్ బెల్దారి బాలకృష్ణ, 10వ వార్డు మెంబర్ ఈరువాడ్ల వెంకటయ్య, గ్రామ సెక్రటరీ రాజబాబు, సురేష్, బొక్కు కురుమయ్య, మేకల నరేష్, యూత్ లీడర్లు గోధ బల రామకృష్ణ, జింకల మోహేష్, జింకల కిరణ్ కుమార్, మేకల గోపాలకృష్ణ, పోతుగంటి కృష్ణయ్య, బెల్దారి రమేష్, వాటర్?మెన్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో నూతన బోర్లతో నీటి ఇబ్బందులు తీరనున్నాయంటూ గ్రామస్తులు సర్పంచ్?కు కృతజ్ఞతలు తెలిపారు.



# మన పిల్లలకు విద్యా అందరికీ సమానంగా అందాలి

**రాజ్యాంగం కల్పించిన హక్కు పిల్లల ఉజ్వల భవిష్యత్తు**
**విద్య వ్యాపారం ఉద్దీపనల ప్యాకేజీల బిక్ష కాదు**
**రేపటి తరాల పిల్లల హక్కు**
**ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సంస్థ ఎజెండా సిద్ధాంతాలు**
**పిల్లల ఉజ్వల భవిష్యత్తుకే అంకితం**
**ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సంస్థ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య**









కొల్లాపూర్ జనవరి 23 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న ఆర్ ఎస్ పి ఫౌండేషన్ కార్యాలయంలో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నాయకుల తో పౌండేషన్ డెవలప్మెంట్ అభివృద్ధి అంశం పైన సమావేశాలకు ముఖ్య అతిథులుగా ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సంస్థ తెలంగాణ డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య. ఆర్ ఎస్ పి ఫౌండేషన్ తెలంగాణలో కాకుండా ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకుపోవడమే ఫౌండేషన్ లక్ష్యం, ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సంస్థ అంటే బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు చేయూతనిచ్చే ఫౌండేషన్ ఆదర్శంగా నిలవాలని ఫౌండేషన్ను. రాష్ట్రంలో కాకుండా ప్రపంచ స్థాయిలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సిద్ధాంతం గమ్యం లక్ష్యం, ఫౌండేషన్ తరపునా ఉన్న ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాం లాంటి మేధావులు ఎన్నో సేవలు అందించడానికి కృషి చేస్తున్నారు, ఆర్ ఎస్ పి ఫౌండేషన్ తరపునా డాక్టర్ బాబా సాహెబ్ రాసిన రాజ్యాంగ విలువలలు అందరికి సమానమే అనే విధముగా ఆర్ ఎస్ పి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్రంలో ముందుకు నడుపుతుంది, ఫౌండేషన్ లో ప్రతి విద్యార్థి స్కూల్లో కులమత బేధాలు లేకుండా ఒకే బెంచి ఒకే చదువు ఉండాలి కార్మికుడి బిడ్డ అయినా కోటీశ్వరుని బిడ్డ అయిన కోర్టు న్యాయమూర్తి వారసులైన చదువులో ఒకే తరగతిలో ఒకే బిజిపై కూర్చొని చదువుకున్నప్పుడే రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ఆశయము ఆశయం నెరవేరుతుంది. అప్పుడే పిల్లల మధ్య తారతమ్యాలు మత కలహాలు తొలగిపోతాయి ఇది అసలైన ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సిద్ధాంతం లక్ష్యం గమ్యం అని ఫౌండేషన్ సభ్యులకు సూచనలు ఇస్తున్న తెలంగాణ ఆర్ఎస్పీ ఫౌండేషన్ డైరెక్టర్ కారేంగి బ్రహ్మయ్య. విద్యా అందరికీ సమానంగా ఉండాలి మనుషుల మధ్య గోడలు ఉండకూడదు పిల్లల మధ్య కులం మతం తేడా డబ్బు ఆధారంగా గొడలు కట్టకూడదు ఇలా జరగకూడదు అని అంటే మన ఆర్ఎస్పి ఫౌండేషన్ ప్రతి జిల్లా డివిజన్ నియోజకవర్గం మండల్ గ్రామాలలో ఈ ప్రజలను విద్యావంతులను విద్యార్థులను ఏకతాటి వీడికి తీసుకువచ్చే బాధ్యత ఆర్ఎస్పి ఫౌండేషన్ లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి నా విన్నపమని సమావేశంలో మాట్లాడారు, ఎందుకంటే ఆర్ ఎస్ పి ఫౌండేషన్ అంటే చదువుతో పిల్లల్లో స్నేహభావం సౌభ్రతత్వం పెంచాలి ఒకరినొకరు గౌరవించుకోవడం నేర్పించాలి సమాజంలో ఐక్యత పెరిగే విధంగా గ్రామాలలో ఆర్ ఎస్ పి ఫౌండేషన్ వివరించాలి ముఖ్యంగా విద్య అనేది కేవలం పుస్తకాలు చదవడం మాత్రమే కాదు ఒక పేద బిడ్డ కలిసి పెరిగినప్పుడే నిజమైన సామాజిక మార్పు వస్తుంది ఆ మార్పే. ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సిద్ధాంతం గమ్యం లక్ష్యం అప్పుడే మనం ప్రపంచంలో నెంబర్ వన్ గా పేరు ప్రతిష్టలు. పిల్లల భవిష్యత్తు కోసం విద్యాహక్కు చట్టం 2009లో అమలు చేశారు కానీ నాటి నుండి నేటి వరకు ఆచరణలోనే ఉండిపోయినది పాటించే మహానుభావుడు లేడు పల్లెల్లో వివరించే మహానుభావులు లేడు అందువలన పిల్లల జీవితాలు అంతరించిపోతున్నాయి. ఆర్ ఎస్ పి ఫౌండేషన్ స్వేరో దిశా నుండి మొదలుపెట్టిఆర్ ఎస్ పి ఫౌండేషన్ గా విస్తరించింది,నాటి నుండి నేటి వరకు అనేక బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు దారి చూపిన ఆర్ ఎస్ పి ఫౌండేషన్. ఉదాహరణగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మలావత్ పూర్ణిమ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మొట్టమొదటి స్వేరో విద్యార్థి. అంటే ఆర్ ఎస్ పి ఫౌండేషన్ విద్యార్థులను డాక్టర్లు లాయర్లు ఐపీఎస్ ఐఏఎస్ ఇంజనీర్ పైలెట్ శాస్త్రవేత్తలు వ్యాపారవేతలుగా ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సమస్త వారికి జీవన ఉపాధికి మార్గదర్శకంగా నిలిచింది స్వేరో దిశ నుండి మొదలుపెట్టి అంచలు పంచలుగా ఎదిగిఆర్ ఎస్ పి ఫౌండేషన్ సమస్త గా పేరు పొందిన చరిత్ర ఆర్ ఎస్ పి కీ ఉన్నది అని సభ్యులతో వివరించారు, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాలలో బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు వర్ణించడమే ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సిద్ధాంతం ఆర్మీ జవాన్ భారతదేశ సరిహద్దులో కావలి కాసే విధంగా ఆర్ ఎస్ పి ఫౌండేషన్ లో ఉన్న ప్రతి ఒక్క సభ్యులు ఆర్మీ సైనికుడు లాగా పనిచేయాలని వివరించారు ఆర్ ఎస్ పి ఫౌండేషన్ సమస్త విద్యార్థులకు క్రీడలకు మరియు విద్యకు చేయుటకు ముందడుగు వేయాలని సమావేశంలో మాట్లాడారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి





**చిన్నంబావి,జనవరి 23(ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ పరాక్రమ దివాస్ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతితో పాటు వసంత పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాదేవి సరస్వతి ప్రాముఖ్యతతో పాటు స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం, త్యాగాలు, దేశానికి చేసిన సేవలను ఉపాధ్యాయులు వివరిస్తూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు మాట్లాడుతూ..“నేతాజీ దేశభక్తి, ధైర్యం, త్యాగస్ఫూర్తి ప్రతి విద్యార్థికి ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే దేశం ముందుకు సాగుతుంది” అని అన్నారు. విద్యార్థులు కూడా నేతాజీ ఆశయాలను తమ జీవితాల్లో అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జి. మధు, అంగన్వాడీ కార్యకర్తలు ఖాజాభాను, లక్ష్మి పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.

## ఇందిరమ్మ ఇళ్లు ను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట జనవరి 23 ప్రజాజ్యోతి :**
పట్టణం లోని4 వ వార్డులోనీ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఫర్వీన్ సుల్తానా ఖాజాపాషా ల ఇంటిని శుక్రవారం నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.
పేదవారి ఇంటికలను నిజం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, కాంగ్రెస్ నాయకులు పిల్లోడి విశ్వనాథం, ఇందిరమ్మ కమిటీ వార్డు ఇన్చార్జిలు మోహిస్, ముస్తఫా, శరత్, సజ్జి, శంకర్ గౌడ్, కొత్త గొల్ల చంద్రశేఖర్, పట్నం సుభాష్ , గుండు రవి, అరుణ్, వీరన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపుకు కీలక అడుగులు.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ ప్రభుత్వ కళాశాలలో విద్యా ప్రమాణాల ను మెరుగుపరిచే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శివ గౌడు తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన అకాడమిక్ కార్యక్రమాలు భవిష్యత్తు ప్రాణాలు కలపై తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించారు జేఈఈ, నీట్ ఈఏపి సెట్ వంటి పోటీ పరీక్షలకు ఆన్లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు ల్యాబ్ సౌకర్యం క్రీడాభివృద్ధికి మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు కళాశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు కౌన్సిలర్ కల్పన కళాశాల బోధకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రైడే.. డ్రైడే

**-రాబోయే రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా వర్కర్స్ కు సలహాలు,సూచనలు ఇస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి.**

**చిన్నంబావి,జనవరి 23(ప్రజాజ్యోతి):**
చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్?లో శుక్రవారం ‘ఫ్రైడే--డ్రైడే’ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు కలిసి హాస్టల్ ప్రాంగణం, పరిసరాలను శుభ్రం చేసి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, పౌరస్పృహ పెంపొందించేందుకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు, అలాగే కబడ్డీ, ఖోఖో, పాటల పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే ఈరోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చేసిన త్యాగాలు, దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకుని, తమ అమూల్యమైన ఓటును డబ్బులకు అమ్ముకోకుండా దేశాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసే వారినే ఎన్నుకోవాలని సూచించారు. ఇదే రోజు వసంత పంచమి కావడంతో విద్యార్థులపై సరస్వతి దేవి ఆశీస్సులు ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత విద్యలు చదివి సమాజానికి ఉపయోగపడే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, వర్కర్స్ నరేష్, గోవిందుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# కేసును ఛేదించిన మునిపల్లి పోలీసులకు రివార్డ్ ప్రకటించిన సి ఐ .

**మునిపల్లి జనవరి 23 ప్రజాజ్యోతి :**
ఓ కేసులో చాకచక్యంగా వ్యవహరించి ఛేదించిన మునిపల్లి పోలీసులకు సదాశివపేట సి ఐ రివార్డ్ ప్రకటించటం జరిగింది.
వివరాల్లోకి వెళ్తే
జనవరి మాసం తేదీ 8,9,10 తేదీలలో కంకోల్ గ్రామములోని వాక్సన్ యూనివర్సిటీ నందు వెనుక భాగం లో గల స్టోర్ రూమ్ నుండి 40 సెంట్రింగ్ బాక్సులు, సుమారు 100 కరెంటు వైరు బాక్సులు మరియు 8 హవేల్స్ కంపెనీకి చెందిన ఫ్యాన్ బాక్సులు గుర్తు తెలియని దొంగలు యూనివర్సిటీ వెనుక భాగంలో గల స్టోర్ రూమ్ నుండి దొంగిలించుకొని పోయినారని వాక్సన్ యూనివర్సిటీ కి చెందినా స్టోర్ అధికారి బుర్రకాయల శ్రీశైలం నా/శీ రాములు, వయస్సు 32 సం.లు =/శీ దుర్గం చెరువు, మోమిన్ పేట్ గారి ఫిర్యాదు మేరకు మునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్?ఐ శ్రీ యం .రాజేష్ నాయక్ గారు కేసు నమోదు చేసుకొని పరిశోధన ప్రారంభించనైనది. పరిశోధనలో భాగంగా ఎస్సై గారు తన సిబ్బంధి అయిన హనీఫ్, మహేశ్, తుకారాం, సంతోష్ గార్ల లతో కంకోల్ టోల్ గేట్ వద్ద నుండి హైదారాబాద్ లోని ఉప్పల్ వరకు సి సి కెమెరాలను పరిశీలించు కుంటూ వెళ్ళి నేరస్తుల ఆచూకీ తెలుసుకొని అట్టి దొంగతనమునాకు పాల్బడిన నిందితులు అందరూ సింగరేణి కాలనీ, సైదాబాద్, హైదారాబాద్ నగరం నాకు చెందిన వారని గుర్తించి అట్టి నేరస్తులు 1. కేతావత్ పద్మ అనిత, 2. రమావత్ జ్యోతి, 3. నేనావత్ విజయ, 4.ముడావత్ లక్ష్మి , 5. నేనవత్ అనిత అనే ఐదుగురు ఆడవారు 6. నేనవత్ చందర్ అను ఆటో డ్రైవర్ కు రోజుకు 3000/- రూపాయల చొప్పున మాట్లాడుకొని అట్టి వాహనంలో కంకోల్ గ్రామము లోనీ వాక్సన్ యూనివర్సిటీ కి వచ్చి అక్కడ సెక్యూరిటి గార్డ్ కు 20 వేల రూపాయలు ఇచ్చి అతని సహకారం తో స్టోర్ రూమ్ వెనుక ఇనుప రేకులు తొలగించి స్టోర్ రూమ్ లోనికి ప్రవేశించి అందులో నుండి (40) సెంట్రింగ్ బాక్సులు, 174 హవేల్స్ కంపెనీకి చెందిన రాగి వైరు బాక్సులు మరియు (8) కాటన్ల ఎలక్ట్రిక్ సీలింగ్ ఫాన్స్ దొంగిలించుకొని వారు తమ వెంట తెచ్చు కున్న అశోక్లీలాండ్ వాహనం నెంబర్ టూ 09 ఖణ 7466 గల దానిలో ఎక్కించుకొని హైదరబాద్ కు వెళ్ళిపోయినారు. అట్టి దొంగిలించిన చోరీ సొత్తు ను హైదారాబాద్ లోని ఉప్పల్ లోగల సబావత్ భారతి అనే ఆమె యొక్క స్క్రాప్ షాప్ లో అమ్మినారు. అట్టి స్క్రాప్ షాప్ యజమాని సబావత్ భారతి మరియు ఆమె భర్త సబావత్ సత్తయ్య ఇద్దరు కలిసి ఖరీదు చేసిన అట్టి చోరీ సొత్తు ను హైదరబాద్ లోని భోలక్ పూర్ లో మోహమ్మద్ అబ్దుల్ ఖదీర్ అనే వ్యక్తికి అమ్మగా అతను సబావత్ భారతి మరియు సత్తయ్య లకు 10 లక్షల 70 వేల రూపాయలు ఇచ్చినారు. సబావత్ భారతి మరియు సత్తయ్య లు అట్టి డబ్బులలో నుండి అనిత కీ 5,00,000, పద్మ కీ 1,00,000 /-, జ్యోతి కీ 1,00,000/-, విజయ కీ 1,00,000/-, లక్ష్మి కీ 1,00,000/- ఇవ్వగా , మిగిలిన రూపాయలు 1,70,000/- లను దొంగ సొత్తు అమ్మిన వారికి పంచి మిగితా డబ్బులు 1,70,000/- లు వారు ఉంచుకున్నారు అని పరిశోధనలో తెలినది. ఇట్టి కేసు పెద్దమొత్తంలో ఆస్తి నష్టం జరిగినందున తదుపరి కొండపూర్ ఇన్స్పెక్టర్ శ్రీ యన్ .సుమన్ కుమార్ గారు తదుపరి పరిశోదన చేపట్టి ఇట్టి కేసులో శ్రీ యం. రాజేష్ నాయక్ ఎస్సై, మునిపల్లి పి ఎస్ మరియు వారి సిబ్బంధి బృందం తో హైదరబాద్ కు వెళ్ళి చాకచక్యంగా నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నగదు రూ.1,75,000/-, 30 హవేల్స్ ఎలక్ట్రిక్ వైరు బాక్సులు, 8 ఎలెక్ట్రిక్ సీలింగ్ ఫ్యాన్లు సుమారు 10 లక్షల రూపాయల విలువ గల ప్రాపర్టీ రికవరీ చేసిన నిందితులను రిమాండ్ కు పంపనైనది. సంగారెడ్డి డి ఎస్ పి శ్రీ ఏ సత్తయ్య గారు ఇట్టి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి కొండపూర్ సి?ఐ శ్రీ యన్ సుమన్ కుమార్, ఎస్?ఐ శ్రీ యం రాజేష్ నాయక్, మరియు సిబ్బంధి యస్ కే అజీజుద్దీన్ హెడ్ కానిస్టేబుల్ పి సి ఎస్ యం డి హనీఫ్ వి మహేష్ కుమార్, సంతోష్ మరియు తుకారాం సిబ్బంధిని ప్రశంసించి వారికి రేవార్డ్ ప్రకటించినారు.



# గోవర్ధనగిరి గ్రామానికి మరో మేలు

### – ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రం ప్రారంభం

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుదారుల అవసరాల రీత్య కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గత నెలలో గోవర్ధనగిరి మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి మరియు గ్రామ రైతులు ఆయిల్ ఫామ్ రైతుల జిల్లా సంఘం ద్వారా ఫ్రీ యూనిక్ ఆయిల్ ఫామ్ కంపెనీకి విన్నవించుకోవడం వలన గోవర్ధనగిరి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రోజు జిల్లా ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షులు కావలి బిచ్చన్న, ఉపాధ్యక్షులు వేముల హరీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ ముంత జ్యోతి బిచ్చన్న యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ ఈశ్వరమ్మ కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవర్ధనగిరి గ్రామంలో కోనుగోలు కేంద్రం ఉండడం వలన వెలగొండ, మియాపూర్, గోపాల్ దీన్నే, రంగవరం, గుమ్మడం, తదితర గ్రామాలకు



సెంటర్ పాయింట్ గా ఉండి రైతులు అమ్ముకోవడానికి సులువుగా ఉంటుందని వారు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రీ యూనిక్ కంపెనీ జిల్లా ఇంచార్జ్ కిషన్ రెడ్డి, క్లస్టర్ ఆఫీసర్ మహేష్, గ్రామ రైతులు ముంత బిచ్చన్న యాదవ్, నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మండల మహిళ సమాఖ్య భవనం స్థల పరిశీలన

## సర్పంచ్ చిట్టెమ్మసురేందర్ గౌడ్

**కొల్లాపూర్ జనవరి 23 ప్రజా జ్యోతి**
గ్రామపంచాయతీ జనరల్ బడి మీటింగ్ అనంతరం మండల మహిళా సమైక్య నూతన భవనం నిర్మాణం కోసం గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న స్థలం పరిశీలన చేశారు. గ్రామపంచాయతీ నుండి కొత్త భవనం నిర్మాణం కోసం గ్రామపంచాయతీ తీర్మానం చేసి ఇస్తే మహిళా సంఘాల సభ్యులకు మండల మహిళా సమైక్య సొంత భావన నిర్మాణం కలను సాకారం చేసిన వాళ్లమవుతామని ఈ సందర్భంగా ఆమె అన్నారు త్వరలోనే భవన నిర్మాణ కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేష్,పెంట్లవెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉ 9వార్డు మెంబెర్ గోవు రాజు, ఉపసర్పంచ్ సంధ్యారాణి, గ్రామ కార్యదర్శి సాధిక్ పాషా,1వార్డు ద్యారంగుల సరస్వతి, 2వార్డు పానుగంటి సునీత, 3వార్డు కర్ణశ్రీ,5వార్డు తుపాకుల సురేష్, 6వార్డు బత్తిని రాజు, 7వార్డు శేషి నాయుడు, 8వార్డు 10వార్డు ఖలీల్, 12వార్డు యాగోస్,13 వార్డు కొత్తపేట కురుమూర్తి, 14వార్డు బోడ శ్రీలత తదితరులు పాలుగోన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ పేరుతో రాజకీయ కక్ష...

### బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి



**వెల్దండ( ప్రజా జ్యోతి) జనవరి 23:**
తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాల మీద రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడుతూ వస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి విమర్శించారు. ముఖ్యంగా ప్రధాన ప్రతి పక్షమైన బిఆర్ఎస్ పార్టీనీ రాజకీయంగా ఎదుర్కోలేక ఫోన్ టాపింగ్ సాకుతో రాజకీయ కక్షలకు రేవంత్ రెడ్డి పాల్పడుతున్నాడని అన్ని అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం) ఫోన్ టాపింగ్ పేరుతో విచారణకు పిలవడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని చెప్పవచ్చు. మొన్న హరీష్ రావు, నేడు కేటీఆర్ ని విచారణ పేరున డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు, కెటిఆర్, హరీష్ రావు ప్రజల పక్షాన నిత్యం ప్రజా సమస్యల మీద పోరాడుతుండడంతో, దీనిని తట్టుకోలేక కాక్ష సాధింపులకు పాల్పడుతున్నారని అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సీనియర్ నాయకులు జంగిలి నిరంజన్, పోలే అశోక్, ఎకుల శ్రీను, బర్కం గణేష్, గోరేటి దశరథం, అన్వర్ పాషా, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు స్ప్రింక్లర్ల పంపిణి



**నాగర్ కర్నూల్: జనవరి 23 ప్రజా జ్యోతి**
రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమనిఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హార్టికల్చర్ శాఖ ద్వార నియోజకవర్గ వ్యాప్తంగా 24 మంది రైతులకు మంజూరు అయిన స్పింక్లర్ సెట్లనుసంబంధిత రైతులకు పంపిణి చేశారు.ఎమ్మెల్యేవెంట మార్కెట్ చైర్మన్ రమణరావు,సంభందితరైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

## సర్పంచ్ రాయికంటి బిక్షపతి

**కల్వకుర్తి, జనవరి 23(ప్రజా జ్యోతి):**
నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా అని కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ముత్యాల రాఘవ అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోనే ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 43 వేల రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. శుక్రవారం కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గురిగల్ల లక్ష్మయ్య, వార్డ్ మెంబర్స్ నూర్జాన్ బేగం, జాంగిర్ బాబా, మహేష్, రమేష్,బానుకిరణ్, రమేష్, సత్యం, మణికిరణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మద్దూరు మండల వివిధ గ్రామ సర్పంచులకు శిక్షణ సర్టిఫికెట్లు అందించిన జిల్లా కలెక్టర్





**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి23:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులకు ఇటీవల నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి పనులు, పన్నుల వసూలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో సర్పంచులు చురుకుగా వ్యవహరించాలని కోరారు. శిక్షణ ద్వారా గ్రామ పాలనకు సంబంధించిన నిబంధనలు, ఆర్థిక నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు విధానం, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై అవగాహన కలిగిందని సర్పంచులు తెలిపారు. ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండలంలోని పలువురు సర్పంచులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో జిల్లా కలెక్టర్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆసుపత్రి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : 23 జనవరి(ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో 235 కోట్ల ప్రభుత్వనిధులతో మంజూరు అయిన 650 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. జిల్లాకేంద్రంలోని మెడికల్ కళాశాల అనుసంధానంగా 10 ఎకరాల స్థలంలో 235 కోట్లతో మంజూరైన650 పడకల ఆసుపత్రిని నవతేజ నిర్మాణసంస్థచేపడుతుందని అన్నారు. అనంతరం నవతేజనిర్మాణ సంస్థ యాజమాన్యంతో మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఆసుపత్రిని జిల్లా ప్రజలకుఅందుబాటులోకి తేవాలని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఎప్పటికప్పుడు పనులను పరిశీలించాలని సంబంధిత శాఖఅధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్, సంభందిత శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ యాజమాన్యం, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


### భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థుల ర్యాలీ

**చిన్నంబావి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల కేంద్రంలో శుక్రవారం భద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్సై ఏ. నాగరాజు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు ప్లా కార్డ్స్ పట్టుకుని నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భద్రతా చర్యలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలనీ, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం ప్రాణాపాయం అని హెచ్చరించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులతో పోలీసులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై పలు అంశాలను వివరించారు. తమ తల్లిదండ్రులకు ఇంటి నుంచి బయలుదేరే ముందు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మహేశ్వర్, కృష్ణ, అనిత, ఉపాధ్యాయులు లింగస్వామి, రాజు, అలెగ్జాండర్?తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





### తల్లిదండ్రుల సహకారమే విద్యార్థుల విజయానికి బలం



**కల్వకుర్తి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :** తల్లిదండ్రుల సహకారమే విద్యార్థుల విజయానికి బలమని కళాశాల ప్రిన్సిపాల్ రాం రెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి ఉన్నత స్థాయిలో ఎదగడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకం అన్నారు. పిల్లలకు క్రమశిక్షణతో కూడిన చదువు అలవాటు చేస్తేనే వారు విజయాన్ని సాధిస్తారని విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఇలాంటి మీటింగులు విద్యార్థుల అభివృద్ధి దిశగా ముందడుగు వేయడానికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల చదువులోని ప్రగతిని, ఎదుర్కొంటున్న సవాళ్ళ భవిష్యత్తు అవకాశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సుగుణమ్మ, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### బాధితులకు ఎల్ఓసి చెక్కు అందజేత




**కల్వకుర్తి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :** కల్వకుర్తి నియోజకవర్గ కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి నిఖిల్ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రెండు లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును బాధితులకు శుక్రవారం కడ్తాల్ సర్పంచ్ రాయికంటి భిక్షపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రిగాని బోడు తండా సర్పంచ్ శారదా బిక్కు నాయక్, హనుమ నాయక్, చందోజీ, వార్డు సభ్యులు మున్నా నాయక్ దితరులు పాల్గొన్నారు.

### నాగనుల్ చెరువుకు మహర్దశ

**-చెరువు సుందరీకరణకు 3.14 కోట్లు మంజూరు**
**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : జనవరి 23ప్రజా జ్యోతి** అమృత్ 2.౦ పథకం కింద 3.14 కోట్ల ప్రభుత్వనిధులతో నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోనినాగనుల్ చెరువు సుందరీకరణకు సంభందించిన పనులకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డిశంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి వసతుల గురించి ఆరా తీసారు. ఈ కార్యక్రమంలో సంభధిత అధికారులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులుపాల్గొన్నారు.

### ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన సుంకిరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామ పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారిని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్, సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా ఇక్కడికి వచ్చే భక్తులకు త్రాగు నీటి సౌకర్యం కోసం ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మారుతీ రావు, వరలక్ష్మి , అర్చకులు దత్తాత్రేయ శర్మ, శ్రీనివాస శర్మ, ప్రవీణ్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు వెంకటమ్మ, బంగారయ్య, ఆంజనేయులు, వెంకటమ్మ, మల్లేష్, రమేష్, రజిత చంద్రశేఖర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

